# కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్నం

నెం.పి.ఎ.సి.యస్/హెచ్ఆర్ సెల్ /2025-26 తేది:11.11.2025.

## ముఖ్యమైన సర్క్యులరు

విషయము : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములయందు సిబ్బంది కొరత కారణముగా తాత్కాలిక నియామకములు - వేతన చెల్లింపు విధానము మరియు మార్గదర్శకముల - గురించి.

సూచిక:
1. G.O.Ms.No36 & Coop - IV) Department, తేది. 01.03.2019.
2. DLEC సమావేశపు తీర్మానము నెం. 7, తేది. 14.10.2025 గలది.

సూచిక 1 దాఖలా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల యందు పనిచేయుచున్న సిబ్బందికి యొక్క బదిలీలు DLEC సమావేశము నందు ఆమోదించబడి కన్వీనర్ ద్వారా మాత్రమే అమలు జరుగవలెనని స్పష్టముగా తెలియజేయడమైనది.

కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు నందు గల అన్ని ప్రాథమిక సహకార పరపతి సంఘముల యందు సిబ్బంది కొరత కారణముగా, పి.ఎ.సి.యస్‌లలో రోజువారీ కార్యకలాపములు మరియు e-PACS Project అమలుకు ఎటువంటి అంతరాయము లేకుండా కొనసాగించుటకు DLEC Convener వారి ఆధ్వర్యంలో తాత్కాలికముగా బదిలీలను చేయుట జరిగినది.

సూచిక 2 దాఖలా, తేది. 14.10.2025న జరిగిన DLEC సమావేశము నందు, తేది. 14.10.2025 వరకు జరిగిన తాత్కాలిక బదిలీలు అన్నియు ఆమోదించబడినవి. సదరు తాత్కాలిక బదిలీల తాలూకు సిబ్బంది యొక్క జీత భత్యములు గురించి DLEC సమావేశము నందు చర్చించుట జరిగినది. తాత్కాలిక బదిలీలకు సంబంధించి జీతభత్యములు, వేతనములు పై పాటించవలసిన విధి విధానములను దిగువ తెలుపబడిన విధముగా నిర్ణయించుట జరిగినది.

**<u>పాటించవలసిన విధి విధానములు:</u>**

1. DLEC సమావేశము నందు కమిటీ వారి ఆదేశానుసారము పి.ఎ.సి.యస్ ఉద్యోగులు తాత్కాలికంగా ఇతర పి.ఎ.సియస్‌లకు బదిలీ అయినప్పుడు బదిలీ కాబడిన పి.ఎ.సి.యస్ నందు జీతభత్యములను తీసుకొనవలెను.
2. సంఘముల యందుగల ఉద్యోగులకు అదనపు బాధ్యతగా వేరొక సంఘమును కేటాయించిన ఎడల, అదనపు బాధ్యతలను (Additional Charge)నిర్వహించుచున్న నందున సదరు పి.ఎ.సి.యస్ నుండి TA, DA లు పనిచేసిన కాలమునకు తీసుకొనవచ్చును. TA, DAలు ఒక నెలకు గరిష్టముగా రు. 10,000/-లు మాత్రమే ఉండులాగున నిర్ణయించడమైనది.
3. DLEC అనుమతి లేకుండా తాత్కాలికంగా నియమించబడిన పి.ఎ.సి.యస్ నుండి ఏ విధమైన అదనపు చెల్లింపులను చేయరాదు.

పైన తెలుపబడిన విధి విధానములు DLEC Convener ద్వారా పి.ఎ.సి.యస్ నందు బదిలీకాబడిన పి.ఎ.సి.యస్ ఉద్యోగులందరికి వర్తించును.

సంఘ వ్యాపార పరిమాణం, ఋణ వ్యవహారములు మరియు పరిపాలనా బాధ్యతలను పరిగణలోనికి తీసుకొని DLEC Convener ద్వారా చేపట్టబడిన తాత్కాలిక బదిలీలను అందరు పి.ఎ.సి.యస్ PIC/Chairpersonలు విధిగా అంగీకరించవలెను. DLEC Committee ఆదేశానుసారము పైన తెలుపబడిన సూచనలను ఖచ్చితముగా సంఘ PIC/Chairpersonలు పాటించవలసినదిగా కోరడమైనది.

కావున, అందరు బ్రాంచి చీఫ్ మేనేజర్లు/మేనేజర్లు, సూపరువైజర్లు మరియు సంఘ ముఖ్య కార్యదర్శులు పైన తెలుపబడిన విషయములను మీ పరిధిలో గల సంఘముల యందు విధిగా పాటించులాగున చూడవలసినదిగా ఆదేశించడమైనది.

ముఖ్య కార్యనిర్వహణాధికారి

టు
జిల్లాలోని అన్ని పి.ఎ.సి.యస్‌ల పర్సన్ ఇన్ చార్జ్‌లు, ముఖ్య కార్యనిర్వహణాధికారులు.
" " బ్రాంచి చీఫ్ మేనేజర్లు/మేనేజర్లు మరియు సూపరువైజర్లు.
" " డి.సి.పి.సి కార్యాలయములకు.

<u>నకలు :</u> అందరు ఎ.జి.యమ్‌లు, డి.జి.యమ్‌లు మరియు జి.యమ్‌లకు.
మూడు జిల్లాల DCO/DRలకు సమాచారము నిమిత్తము.

Scanned with OKEN Scanner